క్లుప్తంగా

గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల గడువు పెంపు

మడికొండ : తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల గడువు తేదీని ఈ నెల 20 వరకు పొడిగించినట్లు (వర్ధన్నపేట) మడికొండ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ.ఖుర్షీద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 సంవత్సరంకు గాను 5వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు అర్హులని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెస్ క్రీడాకారిణికి సత్కారం



న్యూశాయంపేట : వరంగల్ నగరంలోని 43వ డివిజన్ రహమత్‌నగర్‌లోని ఏఆర్‌కే అంజుమన్ ఆధ్వర్యంలో సోమవారం కాకతీయ యూనివర్సిటీ చెస్ మహిళా జట్టు తరఫున ఇటీవల తమిళనాడులో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొన్న బోగోజు దేవికను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ తరఫున రూ. 10,116 నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ యాకూబ్‌ఖాన్, సెక్రటరీ అక్రమ్ రహమాన్‌ఖాన్, సాధిక్ అలీ సాబెర్, రహమత్‌నగర్, జయశంకర్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు పాక వెంకట్, రఫీ, గణేష్, కొంరయ్య, శ్యామ్, రాజ్‌కుమార్, కొటిల్, ఇజాజ్‌సుల్తానా, ఆబీదా, రమాదేవి, శ్రవణ్, పీఈటీ నారాయణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



కాజీపేట అర్బన్ : 31వ డివిజన్ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి ఆటోయూనియన్ డ్రైవర్ వసుకల శ్రీధర్ కుటుంబానికి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల శ్రీధర్ మృతి చెందగా మృతుడి కుటుంబానికి రూ.30వేలను యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు. అందజేసిన వారిలో యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షుడు బోళ్ల సునీల్, కోశాధికారి రాసమల్ల సురేష్, ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ



కాజీపేట: పట్టణంలో ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న అనాథలకు హనుమకొండ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ శాలువాలు, దుప్పట్లతో పాటు భోజనాలను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు వెంట రాగా రైల్వేజంక్షన్, బస్టాండ్, ఫుట్‌పాత్‌లపై ఆశ్రయం పొందుతున్న 73 మందికి దుప్పట్లను అందజేశారు.

గోపాలపురం చెరువును అభివృద్ధి చేయాలి

హసన్‌పర్తి: గోపాలపురం చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాకతీయ జలవనరుల సంరక్షణ వేదిక కన్వీనర్ తుపాకుల దశరథం కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను వినతిపత్రం అందించారు. ప్రస్తుతం చెరువు శిఖం పూర్తిగా కబ్జాకు గురైందన్నారు. అయితే కబ్జాకు గురైన భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. చెరువు ట్యాంక్‌బండ్ నిర్మాణం, బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చెరువులో కనీస నీటినిల్వ పెంచడానికి భూగర్భ జలాలు రక్షించడానికి డక్ట్‌కు గేట్స్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. చెరువు కట్ట పరిరక్షణకై రిటైనింగ్ వాల్ నిర్మించాలని కోరారు. చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల్లో పర్యావరణ రక్షణకై హరితహారం కింద మొక్కలు నాటాలన్నారు. చెరువులోకి మురికి నీరు మళ్లించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓఆర్‌ఆర్ ప్లాంట్లను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.

మాయావతి జన్మదిన వేడుకలు

కాజీపేట అర్బన్ : మండలంలోని కడిపికొండలో బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బస్కే నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం మాయావతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బర్త్‌డే కేక్‌ను కట్ చే సి పండ్లు పంపిణీ చేశారు.

బాల్యం గుర్తుకొస్తోంది

హసన్‌పర్తి: పతంగిలు ఎగురవేస్తుంటే బాల్యం గుర్తుకొస్తోందని కార్పొరేటర్ శివకుమార్ అన్నారు. హసన్‌పర్తి స్విమ్మర్స్, అండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కిట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యపారిశ్రామిక సంఘం, హసన్‌పర్తిశాఖ మాజీ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామితో కలిసి పతంగిలు ఎగురవేశారు. ముందుగా పతంగిలు పంపిణీ చేశారు.

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

● తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ కార్యదర్శి వీరన్న

రామన్నపేట : సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ కార్యదర్శి తోనుపునూరి వీరన్న అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు వల్లాల శైలజ ఆధ్వర్యంలో రాజీవ్‌కాలనీలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరన్న మాట్లాడుతూ నేటి యువత మన పండుగల ప్రాశస్త్యాన్ని మరుస్తున్నారని, మన పండుగల విశిష్టత ఎంతో ఘనమైందన్నారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలతో మన సంప్రదాయాన్ని తర్వాత తరానికి కొనసాగించవచ్చన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, అభినందించారు. కార్యక్రమంలో ఆ సంఘం వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు మధు, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి నాగమల్ల నీలిమా, కార్యవర్గ సభ్యులు పల్లెర్ల పద్మ, ఉమామహేశ్వరి, వాసవి క్లబ్ ప్రతినిధి వల్లాల పృథ్వీరాజ్, వీరన్న, మహేష్, దేవరాజ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



రామన్నపేట: విజేతలుగా నిలిచిన మహిళలతో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు

సంస్కార భారతి, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని 27వ డివిజన్‌లోని గోవిందరాజుల గుట్ట ఆలయ ప్రాంగణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చింతాకుల సునిల్‌కుమార్, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, సంస్కర భారతి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బందెల మోహన్‌రావు, సీతారాం, కన్వీనర్ వెంకట్‌రెడ్డి, రామాచారి, తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ కల్చరల్ : శ్రీభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాయంత్రం హనుమకొండలోని కాపువాడలో సంస్థ అధ్యక్షుడు చొల్లేటి కృష్ణమాచార్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి, ఓరుగల్లు వైభవ కళామండలి కన్వీనర్ సౌమిత్రి లక్ష్మణాచారి, మహిళా అభ్యుదయ వాది పగడాల సరళ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా సంస్థ గౌరవ సభ్యులు సుజాత, కవిత, కరుణ, శైలజ, కల్పన, జ్యోతి, సుజాత, సరోజన, వనమాల, పుష్ప, శ్రీలేఖ వ్యవహరించారు.



హన్మకొండ కల్చరల్ : విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న రావు పద్మ

హసన్‌పర్తి: దేశ సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించాలని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ అన్నారు. దేవస్థానం సంతూర్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహిచి బహుమతులు అందజేశారు.

ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

హన్మకొండ కల్చరల్ : మకరసంక్రాంతి వేడుకల్లో భాగంగా సోమవారం నగర ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఇంటి ఎదుట ముగ్గులు వేసి రంగులతో అలంకరించి మధ్యలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలు, గరిక, పిండికూర, నవధాన్యాలు, పూలు, కూరగాయలు పెట్టి సూర్యదేవునికి నమస్కారాలు చేశారు. పొంగళి వండి భగవంతునికి నివేదన చేశారు. యువతులు పోటీ పడి ముగ్గులు వేయటంతో వీధులు శోభాయమానంగా కన్పించాయి. ముతైదువులుఉ సంక్రాంతి నోము నిర్వహించుకుని, వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. మల్లన్న బోనాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం కనుమ సందర్భంగా పాడి ఉన్నవారు. పశువులకు పూజలు నిర్వహించుకున్నారు. పలు దేవాలయాల్లో గోపూజలు నిర్వహించారు.

గ్రామాల్లో వేడుకలు..

మడికొండ : కాజీపేట మండలంలోని మడికొండ, ఉనికిచర్ల, టేకులగూడెం, కుమ్మరిగూడెం, రాంపూర్, అయోధ్యపురం తదితర గ్రామాల్లో సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఇళ్ల ఎదుట వాకిళ్లలో రంగురంగుల ముగ్గులతో గ్రామాలు సందడిగా మారిపోయాయి. సంక్రాంతి అంటేనే గాలిపటం అటువంటి గాలిపటాలను పిల్లలు ఉత్సాహంగా ఎగురవేశారు. గ్రామాల నుంచి కొత్తకొండ, ఐనవోలు జాతరలకు వెళ్లారు.



కొత్తకొండ జాతరకు తరలుతున్న ఎడ్ల బండ్లు

కనులపండువగా గోదా కల్యాణం

హన్మకొండ కల్చరల్ : లోకకల్యాణార్థం భగవంతునికి కల్యాణవేడుకలు నిర్వహిస్తామని త్రికరణ శుద్ధితో భగవంతుడిని ఆరాధించిన వారికి తప్పకుండా మేలు జరుగుతుందని శ్రీగోదామాధవ ఆధ్యాత్మిక ప్రచార కేంద్రం నిర్వాహకులు శ్రీఆరుట్ల శ్రీనివాసాచార్యస్వామి అన్నారు. హన్మకొండ వికాస్‌నగర్‌లోని గోదామాధవ కేంద్రంలో సోమవారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన కల్యాణ వేడుకను పాంచరాత్రాగమయుక్తంగా అంగరంగవైభవంగా నిర్వహించారు.గోదాఅమ్మవారికి మంగళసూత్రధారణ చేయడం అక్షతారోపణ బ్రహ్మవందనం పూలదండల మార్పు నక్షత్రహారతి తదితర కళ్యాణతంతులను ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. వెన్నపురెడ్డి రమణారెడ్డి సరళ దంపతులు పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ 10వ డివిజన్ పరిధిలోని కాపువాడలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఆదివారం గోదాకల్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. వేదమంత్రోచ్ఛరణల మధ్య సాగిన కల్యాణ వేడుకల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కూతురు, అల్లుడు గోదారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కుమార్‌యాదవ్, రాజు, సతీష్, ప్రవంతి, రవీందర్‌రెడ్డి, సంతోష్, లలిత పాల్గొన్నారు.



కాజీపేట : కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

కాజీపేట: 61వ డివిజన్ చైతన్యపురికాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో గోదాదేవి, పద్మావతి సమేత శ్రీనివాసుల కల్యాణ వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్ కుమార్ గౌడ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన ట్రాక్టర్ కేజ్ వీల్స్

● ప్రాణాలతో బయటపడిన డ్రైవర్



కేజీవీల్ ట్రాక్టర్‌ను బయటకు తీస్తున్న జేసీబీలు

హసన్‌పర్తి: కేజ్ వీల్స్ అదుపు తప్పి ఎస్సారెస్పీ కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ప్రాణాలతో బయటపడిన. సంఘటన సోమవారం మధ్యాహ్నం జరిగింది. చింతగట్టుకు చెందిన రాజయ్య వద్ద నుంచి రైతులు కేజ్ వీల్స్‌ను అద్దెకు తీసుకెళ్తుంటారు. ఈక్రమంలో పక్క గ్రామానికి చెందిన రైతు పొలంలో పని నిమిత్తం కేజ్ వీల్స్‌ను తీసుకుని డ్రైవర్ నవీన్ చింతగట్టు నుంచి బయల్దేరాడు. అయితే రోడ్డు మార్గం నుంచి కాకుండా ఎస్సారెస్పీ కట్ట నుంచి వెళ్తున్న క్రమంలో కేజ్ వీల్స్ అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. అప్రమత్తమైన డ్రైవర్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజుతో పాటు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఎస్సారెస్పీ నీటి విడుదలను నిలిపివేయాలని కోరినప్పటికీ అధికారులు నిరాకరించారు.

జేసీబీల సాయంతో...

కాల్వలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండడం వల్ల కేజ్ వీల్స్ నీటిలో మునిగిపోయింది. చివరికి జేసీబీల సహాయంతో కేజ్‌వీల్స్‌ను బయటికి తీశారు. ఒక వేళ కేజ్ వీల్స్ కింద డ్రైవర్ చిక్కుకున్నట్లయితే ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు.

సంక్షిప్త సమాచారం

శ్రీపంచముఖాంజనేయస్వామికి పూజలు



ఖిలావరంగల్: సంక్రాంతి, కనుమ సందర్భంగా మంగళవారం వరంగల్ శివనగర్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో రామభజన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. దీంతో ఆలయ ప్రాంగణం రామభజనతో మార్మోగింది. ఆలయ పూజారులు శ్రీసీతారామచంద్రస్వామితోపాటు శ్రీపంచముఖాంజనేయస్వామికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారులను దర్శించుకున్నారు. ఆలయ పూజా రులు అందజేసిన తీర్థప్రసాదాలను స్వీకరించి ఆలయంలో భక్తులు సంతోషంగా గడిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులు మంచాల కృష్ణమూర్తి ,శ్రీరాం రాజేష్, శ్యాం సుందర్, నవీన్ , తదితరులు పాల్గొన్నారు

మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం

హసన్‌పర్తి : మున్నూరుకాపు సంఘం సీతంపేట శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రాల సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా గోపు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా గోపు నరేష్, గౌరవ అధ్యక్షుడిగా ఆకుతోట కుమారస్వామి, ఆకుతోట సురేష్, సహాయ కార్యదర్శిగా గుర్రాల సంతోష్‌తో పాటు ఆరుగురి కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు ఉంటుందని ఎన్నికల ఇన్‌చార్జ్ తెలిపారు.

కాంగ్రెస్ అధిష్టానానికి పాలాభిషేకం

హన్మకొండ చౌరస్తా: జిల్లాలో మెగా లెదర్ పార్కు మంజూరీకి కృషి చేసిన కాంగ్రెస్ అధిష్టాన పెద్దలకు సోమవారం హనుమకొండ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర చర్మకారుల లిడ్ క్యాప్ భూముల పరిశ్రమల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డెమానీ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి శ్యామ్, కొయ్యడ యాదగిరి, గుర్రం రాజు, సారయ్య, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

రామా శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం



కాజీపేట అర్బన్ : మోక్షారామం ఫౌండేషన్, అమ్మ ఒడి సృష్టికర్త, వరల్డ్ పద్మశాలి క్లబ్ అండ్ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామా శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయమని సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చందా మల్లయ్య తెలిపారు. 31వ డివిజన్ పరిధిలోని హంటర్‌రోడ్డులోని బీసీ నేత హాస్టల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన శ్రీనివాస్ సంస్మరణ సభలో సంఘం నాయకులు పాల్గొని శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దుస్సా జనార్దన్, కృష్ణారావు, సుదీర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మడికొండ: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మడికొండలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం మడికొండకు చెందిన అరూరి హన్మంతరావు (45)అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది జనవరి 2న గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్య తెలిపారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: అనారోగ్యంతో మరణించిన వంగపహాడ్ మాజీ సర్పంచ్ పిన్నింటి కొండల్‌రెడ్డి మృతదేహాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారుడు రఘుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలను ఓదార్చారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్, గోపాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ అశోక్‌యాదవ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జంగాకుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, దోమ కుమార్ ఉన్నారు.

సారంపాణికి ఘన నివాళి

ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్‌లోని సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగపూరి సారంగపాణి వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ హాజరై సారంగపాణి విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు.కల్పన, రామారావు, మల్లేశం, కోటేశ్వర్, శివమూర్తి, రాజేష్, రవీందర్, జ్ఞానయ్య, దయాసాగర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

యువనేతాజీ ఆధ్వర్యంలో అన్నదానం



హన్మకొండ చౌరస్తా: యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ దుబాసి కృష్ణంరాజు, వసంత దంపతుల కూతురు శ్లోకశ్రీ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దుబాసీ వతన్‌నేత్ర, యువనేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, కానిస్టేబుళ్లు కన్నె రాజు(స్విమ్మర్ రాజు), బొట్టు కమలాకర్, కోలా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ ఆలయంలో మహాపడిపూజ



వరంగల్ : పడిపూజలో పాల్గొన్న స్వాములు

వరంగల్: నగరంలోని కొత్తవాడ ప్రసన్నాంజనేయ దేవాలయంలో సోమవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శబరిమల అయ్యప్ప 'మకర జ్యోతి' దర్శనం సందర్భంగా 'మహాపడిపూజ' కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఝెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఈ దేవాలయంలో మకరజ్యోతి దివ్య దర్శనం సందర్భంగా మహాపడిపూజ నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో బండి సంజీవ, కంభంపాటి కుమారస్వామి, యెలుగం వెంకటమల్లు, వీరస్వామి, శ్రీనివాస్, సాంబయ్య, సంపత్ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో అంజన్న దర్శనం

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలో కొలువుదీరిన దక్షిణ ముఖ అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం కనుమ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపించి పూలు, తమలపాకులతో అలంకరించారు. ఆలయ ఆవరణలో భోగీ, మకరసంక్రాంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు.

అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: వరంగల్ విశ్వనాథ కాలనీలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం విశేషమైన పూజలు జరిగాయి. ఆలయ ప్రధానపూజారి గంగు సతీష్‌శర్మ, ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, భరత్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కనుమ వేడుకలు

ఖిలా వరంగల్: సంక్రాంతి పర్వదినంలో మూడో రోజు మంగళవారం ప్రజలు భక్తి శ్రద్ధలతో కనుమ వేడుకలు శాస్త్రోకంగా జరుపుకున్నారు. కనుమ రోజు ఏడాది పాటు వ్యవసాయంలో కుటుంబాభివృద్ధికి సహకరించిన పశువులను ఉదయాన్నే శుభ్రం చేశారు. పశువులకు పసుపు, కుంకుమ చల్లి మెడలో పూల దండలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో బంధువులకు స్వాగతం పలికారు. వేకువ జామున హరిదాసు సంకీర్తనాలు డూడూ, బసవన్నలు విన్యాసాలు, పంటపొలాల్లో సంప్రదాయ ఆటలు, పాటలతో ఊరంతా ఒకే వేదికపై సందడి చేశారు.

కిటకిటలాడిన మాంసం దుకాణాలు

కనుమ పండుగను పరస్కరించుకుని మంగళవారం నగరంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. మాంసం దుకాణాలు అన్ని కిటకిటలాడాయి. గత మూడు రోజులుగా జరిగిన సంక్రాంతి ఆటలు రసవత్తరంగా సాగాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి పల్లెల్లో ఆటవిడుపుగా ఇక్కడ సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించారు. చిన్నారులు పతంగుల ఎగరవేయటంతోపాటు దాగుడు మూతలు, కోతికొమ్మ ఆటల సాగాయి. ఆహ్లాదకరంగా జరిగిన ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గ్రామ కమిటీలు, ఉత్సవ కమిటీలు బహుమతులు ప్రదానం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్‌లో 2008-09 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 15 ఏళ్ల అనంతరం కలుసుకోవడంతో ఒకరినొకరు అలింగనం చేసుకొని చిన్ననాటి గుర్తులను నెమరేసుకున్నారు. అనంతరం నాడు చదువు చెప్పిన గురువులను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోనెగుట్ట అభివృద్ధికి కృషి చేస్తా..

కాజీపేట అర్బన్ : 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేటలోని శ్రీ సంతోషలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం దేనెగుట్ట అభివృద్ధికి కృషి చేస్తానని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. దేవాలయ ధర్మకర్త గ్రంధి సూర్యనారాయణ సత్యవత్తమ్మ మంగళవారం మంత్రి సురేఖను కలిసి ఆలయ అభివృద్ధి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని దేవాలయ ధర్మకర్త తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు.

మంత్రి సురేఖను సన్మానించిన కార్యకర్తలు

కాజీపేట: రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మంగళవారం పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ రావుల సదానందం ఆధ్వర్యంలో కార్యకర్తలు హనుమకొండ గెస్ట్‌హౌస్‌లో శాలువా కప్పి స్థానిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు.



కాజీపేట అర్బన్ : మంత్రికి వినతిపత్రం అందించి మాట్లాడుతున్న దేవాలయ ధర్మకర్త సత్యవతమ్మ

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా క్యాంపెయిన్

న్యూశాయంపేట : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజారైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రజాచైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని సీఐటీయూ తెలంగాణ రైతు సంఘం ఆలిండియా కమిటీలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా క్యాంపెయిన్ జయప్రదం కోసం మంగళవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో రైతు, వ్యవసాయ, సీఐటీయూ సంఘాల సంయుక్త సమావేశం సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈనెల 19 జిల్లా సదస్సు, 26న ట్రాక్టర్‌ర్యాలీ, 27 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఇంటింటా ప్రచారం, ఫిబ్రవరి 16 సమ్మె జరుపాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు టి.ఉప్పలయ్య, రాగుల రమేశ్, ఎం.చుక్కయ్య, గుమ్మడిరాజుల రాములు, పుల్లా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

యువత క్రీడల్లో రాణించాలి

మామునూరు: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ అన్నారు. ఖిలావరంగల్ మండలం మామునూరులో రాంబో యూత్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై క్రికెట్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో రాణించిన టీమ్ సభ్యులకు రిటైర్డ్ ఏసీపీ అంబాల ఉదయ్‌కిరణ్ క్రికెట్ కిట్టును అందజేసి అభినందించారు. విక్టోరియా, యూత్ అధ్యక్షులు రాహుల్, ఎర్ర చందు, అనిల్, దీపక్, వినీల్‌పాల్, బన్నీ, పాల్గొన్నారు.